



ఏటవాలుగా ఉన్న గుట్టపై పంటల సాగు

పచ్చదనపు పరవళ్లు!



మోపాల్ మండలంలో సాగు చేస్తున్న సోయా, మొక్కజొన్న పంటలు

ఈ దృశ్యాలు చూడటానికి రెండు కళ్లు సరిపోవడం లేదు కదూ..! ఇంతటి పచ్చ దనం చూసి కోనసీమ ప్రాంతమేమో అనుకునేరు. మన నిజామాబాద్ జిల్లా మోపాల్, గాంధారి మండలాల్లోని పంటపొలాలు. వానాకాలం సీజన్‌లో రైతులు వరి, మొక్కజొన్న, సోయా తదితర పంటలు సాగు చేయడంతో పైరు పచ్చదనంతో కళకళలాడుతోంది. పచ్చని పొలం గట్లతో ప్రకృతి అందాలు అదరహో అనిపిస్తున్నాయి. చేలు భూమాతకు పచ్చని చీర కట్టినట్లుగా ఉండటంతో ఆ మార్గంలో వెళ్లే వాహనదారులు కొద్ది సేపు ఆగి పచ్చదనాన్ని ఆస్వాదిస్తున్నారు. మోపాల్ మండలం ఎల్లమ్మకుంట గ్రామంలో రైతులు పోడు వ్యవసాయంపై ఎక్కువ దృష్టి కేటాయిస్తారు. వర్షాకాలం ప్రారంభం అయ్యిందంటే గుట్టపై ఏటవాలుగా ఉన్న ప్రదేశంలో రాళ్ల మధ్యలోనే సోయా, మక్క, పత్తి విత్తనాలను చల్లుతారు. వర్షంపైనే ఆధారంగానే ఈ పంటలు పండుతాయి. వాటి ఉత్పత్తులనే విక్రయించి నాలుగు రాళ్లు వెనకేసుకుంటారు. ఎల్లమ్మకుంట, గాంధారి మండలం పరిసర ప్రాంతాల్లో రైతులు పోడు భూముల్లో వ్యవసాయం చేయడంతో కనుచూపు మేరలో పచ్చదనమే కనిపిస్తోంది.

- స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

ఖాన్ అకాడమీ ద్వారా డిజిటల్ తరగతులు

అశోక్‌కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి



ఫటాఫట్

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఖాన్ అకాడమీ వెబ్‌సైట్ ద్వారా ప్రతీవారం డిజిటల్ తరగతులను నిర్వహిస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ కుమార్ తెలిపారు. గత ఏడాది కంటే ఈ సంవత్సరం జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగిందని, మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ఉపాధ్యాయుల కొరత లేకుండా సర్దుబాటు చేస్తున్నామన్నారు. సోమవారం 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఫటాఫట్ ఇంటర్వ్యూలో ఆయన మరిన్ని వివరాలు వెల్లడించారు.

ప్ర: ప్రభుత్వ పాఠశాలల్లో ఈ సంవత్సరం విద్యార్థుల సంఖ్య ఏ విధంగా ఉంది?

జ: ఈ విద్యాసంవత్సరం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగింది. సుమారు 1500 నుంచి 1600 మంది విద్యార్థులు పెరిగారు.

ప్ర: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జ: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటికే అమ్మ ఆదర్శ పాఠశాలల కింద పనులు జరుగుతున్నాయి. 80 శాతం పనులు పూర్తి కాగా మిగిలిన 20 శాతం పనులను పూర్తి చేయాలని ఆదేశాలు ఇచ్చాం.

ప్ర: ఉపాధ్యాయుల కొరతను ఏ విధంగా అధిగమిస్తున్నారు?

జ: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేస్తున్నాం. ఇప్పటికే జిల్లాలో 200 మంది ఉపాధ్యాయులను సర్దుబాటు చేస్తున్నాం.

ప్ర: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు డిజిటల్ తరగతులు నిర్వహిస్తున్నారా?

జ: విద్యార్థులకు ఖాన్ అకాడమీ వెబ్‌సైట్ ద్వారా డిజిటల్ తరగతులు నిర్వహిస్తున్నాం. ప్రతీ పాఠశాల వెబ్‌సైట్‌లో విద్యార్థులను రిజిస్ట్రేషన్ చేయించి వారానికి ఒకసారి క్లాసులు వినిపించి అసైన్‌మెంట్‌లు పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం.

-నిజామాబాద్, (ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

స్వచ్ఛతలో ముందడుగు



ఈయేడాది స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకింగ్‌లో నగర పాలక సంస్థ మెరుగైన ర్యాంకును సాధించింది. కేంద్ర ప్రభుత్వం 2024-25 సంవత్సరానికి గాను స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకులను ఇటీవల ప్రకటించింది. దేశవ్యాప్తంగా అత్యంత పరిశుభ్రమైన పట్టణాల జాబితాను విడుదల చేస్తూ వాటికి వచ్చిన పాయింట్ల ఆధారంగా ర్యాంకులను ప్రకటించింది. గతంలో కంటే నిజామాబాద్ నగర పాలక సంస్థ మెరుగైన ర్యాంకులు సాధించినప్పటికీ ఇంకా మెరుగైన ర్యాంకులు సాధించే దిశగా పనిచేయాల్సి ఉంది.

- ర్యాంకు పెరిగినా ఇంకా మెరుగవ్వాల్సిందే..
- స్వచ్ఛ సర్వేక్షన్‌లో ర్యాంకుల ప్రకటన
- జాతీయ స్థాయిలో 74వ ర్యాంకు సాధించిన నగర పాలక సంస్థ
- బోధన్‌కు 283, ఆర్మూర్‌కు 318, భీంగల్‌కు 1325 ర్యాంకులు

8



సమస్యలను తెలుసుకుంటున్న సీపీ

మహిళ ఫిర్యాదుపై స్పందించిన సీపీ

సుభాష్‌నగర్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): మహిళ ఫిర్యాదుపట్ల పోలీసు కమిషనర్ సాయిచైతన్య వెంటనే స్పందించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పోలీసు కమిషనర్ కార్యాలయానికి సమస్యను విన్నవించడానికి మహిళ వచ్చింది. అప్పుడే అటువైపుగా వెళ్తున్న సీపీ సాయిచైతన్య మహిళను గమనించి సమస్యను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సమస్య త్వరితగతిన పరిష్కరించాలని మహిళా పోలీసు స్టేషన్ ఎస్‌హెచ్‌వోకు ఆదేశాలు జారీ చేశారు. ఫిర్యాదుదారు బామని సవిత రెండో టౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందినదిగా తెలిపింది. తన భర్త వేధింపులకు గురి చేస్తున్నాడని అదనపు కట్నం కోసం వేధిస్తున్నాడని సీపీతో తెలిపింది. దీంతో వెంటనే చర్యలు తీసుకోవాలని సీపీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.



మాట్లాడుతున్న తెలంగాణ సాంస్కృతిక శాఖ సారథి

దాశరథి జీవితం తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి

- దాశరథి జయంతి వేడుకలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోంది
- తెలంగాణ సాంస్కృతిక శాఖ సారథి వెన్నెల

నిజామాబాద్ కల్చరల్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): నైజాం రాజులకు వ్యతిరేకంగా ప్రజలను తన కవితల ద్వారా చైతన్యవంతులను చేసిన దాశరథి జీవితం ప్రతీ తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని తెలంగాణ సాంస్కృతిక శాఖ సారథి వెన్నెల అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవన్‌లో దాశరథి కృష్ణమాచార్య శతజయంతి నిర్వాహణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దాశరథి చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలోని ఖిల్లా జైలులో గడిపిన జైలు జీవితంలో ఎన్నో శిక్షలను అనుభవించారని అన్నారు. డీఈవో అశోక్ మాట్లాడుతూ.. దాశరథి జయంతి వేడుకల్లో పాలుపంచుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. అంతకుముందు దాశరథి కృష్ణమాచార్య ఉద్యమ జీవితంపై కవులు తమ కవితల ద్వారా వినిపించారు. పలువురు కవులు, సాహితీవేత్తలు కళాకారులను ఈ సందర్భంగా సన్మానించారు. దాశరథి శతజయంతి నిర్వాహణ కమిటీ కోనేరు సాయికుమార్ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో హెల్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కవితారెడ్డి, తెలంగాణ యూనివర్సిటీ ప్రొఫెసర్ కనకయ్య, సిర్పలింగం, సీతయ్య, సాయిబాబు, శ్రీనివాస్ ఆర్య, అష్టగంగాధర్, సాయిలు పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న సీపీ

నవీపేట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన సీపీ

నవీపేట, జూలై 21 (ఆంధ్రజ్యోతి): నవీపేట పోలీస్ స్టేషన్‌ను సోమవారం రాత్రి పోలీసు కమిషనర్ సాయి చైతన్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బంది పని తీరును పరిశీలించారు. 5ఎస్ విధానం అమలు చేస్తున్నారా లేదా అనే విషయాన్ని తెలుసుకున్నారు. అలాగే వాహనాల పార్కింగ్‌ను స్వయంగా పరిశీలించారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై వాణిజ్య సముదాయాలు, ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ప్రధానంగా ద్విచక్ర వాహనదారులకు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నందున తప్పనిసరి హెల్మెట్ ధరించి ప్రయాణం చేసే విధంగా చూడాలని

మిగతా 8వ పేజీలో...

వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి

- పరిస్థితి అదుపు తప్పకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
- కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి
- కాల్పోల్ తండాలో వైద్య శిబిరం తనిఖీ

మోపాల్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం మండలంలోని కాల్పోల్ తండాను కలెక్టర్ సందర్శించారు. తండాలో పలువురికి జ్వరాలు సోకిన నేపథ్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఆయన తనిఖీ చేశారు. వైద్య సేవల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. జ్వరం వచ్చిన వెంటనే వైద్య శిబిరాన్ని సందర్శించి తగిన చికిత్సలు పొందేలా చూడాలన్నారు. ముఖ్యంగా పరిసరాల శుభ్రత పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ తండాలోని ఆయా నివాస ప్రాంతాలను సందర్శిస్తూ స్థానిక పరిస్థితులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. నివాస ప్రాంతాల నడుమ నిరుపయోగంగా ఉన్న టైర్లు, ఇతర వస్తువులను గమనించిన కలెక్టర్ వాటిని తొలగించాలని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా మలేరియా నియంత్రణ అధికారి తుకారాం, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, మోపాల్ ఎంపీడీవో రాములు, ఎంపీవో కిరణ్ ఉన్నారు.



తండా వాసులతో మాట్లాడుతున్న కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

కంజర రెసిడెన్షియల్ పాఠశాల తనిఖీ

మండలంలోని కంజర ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ స్కూల్, కళాశాలను కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి సోమవారం తనిఖీ చేశారు. కిచెన్, డార్మెటరీ, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్‌తోపాటు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థినుల ఆరోగ్య స్థితిగతులు, వారికి అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని నిర్వాహకులకు ఆదేశించారు.

సీఎంతో వీడియో కాన్ఫరెన్స్



నిజామాబాద్, జూలై 21: పలు ప్రధాన అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో సోమవారం వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రేషన్ కార్డుల పంపిణీ, సాగునీటి వనరులు, ఎరువుల పంపిణీ పర్యవేక్షణ, సీజనల్ వ్యాధుల నియంత్రణ తదితర అంశాలపై కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బోనాలు

- జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి మాజీ సూపరింటెండెంట్



బోనం ఎత్తుకున్న డాక్టర్ ప్రతిమరాజ్

సుభాష్‌నగర్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బోనాలను ప్రెస్టేజ్ ఆసుపత్రి ప్రముఖ క్రిటికల్ కేర్ వైద్యులు, జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి మాజీ సూపరింటెండెంట్ ప్రతిమరాజ్ అన్నారు. సోమవారం నగరంలోని ప్రెస్టేజ్ ఆసుపత్రి ఆవరణలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. డప్పు వాయిద్యాలతో బోనాలు ఎత్తుకొని నృత్యాలు చేస్తూ సందడి చేశారు. మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆడపడుచులకు తాంబూలం అందజేసి ఒకరినొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రతిమరాజ్ మాట్లాడుతూ జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ఆకాంక్షించారు. ప్రతీ సంవత్సరం బోనాల పండుగ నిర్వహించడం ఎంతో శుభసూచికమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డైరెక్టర్ మహ్మద్ ఖైఫ్, మహమ్మద్, ఇంచార్జిలు షేక్ మోయిన్, ఖాషిఫ్, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పదేళ్లలో ఒక్క రేషన్ కార్డూ ఇవ్వలే

- జిల్లాలో లక్షా 47వేల 732 కార్డుల పంపిణీ
- రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

ఇందల్వాయి, జూలై 21 (ఆంధ్రజ్యోతి): గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం దోచుకొని దాచుకున్నది తప్ప పేద ప్రజలకు ఒక్కరేషన్ కార్డు ఇవ్వలేదని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ధ్వజమెత్తారు. మండలంలోని తిర్మన్‌పల్లి గ్రామంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో నూతన, మార్పులు, చేర్పులు గల రేషన్ కార్డులు 1లక్షా 47వేల 732 కార్డులు మంజూరు అయ్యాయని రూరల్‌లో మొత్తం 23వేల 177 నూతన రేషన్ కార్డులను మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డిది అన్నారు. ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఒక ప్రామానికం అని రేషన్ కార్డుఉన్న ప్రతి ఒక్కరికి 6 కిలోల సన్నబియ్యం అందిస్తున్నామన్నారు. రేషన్ కార్డుకు దరఖాస్తు నిరంతర ప్రక్రియ అని

మిగతా 8వ పేజీలో...



పోలీసుస్టేషన్‌లో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఠాణాలో ఇదేం పని..?

- నిబంధనలకు విరుద్ధంగా పోలీసు స్టేషన్‌లో ప్రెస్‌మీట్
- సోషల్ మీడియాలో వీడియో వైరల్
- మండిపడుతున్న నెటిజన్లు

8

ఎల్ఎల్‌బీ పరీక్షల రీ షెడ్యూల్

డిచ్‌పల్లి, జూలై 21 (ఆంధ్రజ్యోతి): టీయూ పరిధిలో ఈ నెల 24 నుంచి జరగాల్సిన ఎల్ఎల్‌బీ పరీక్షల తేదీల్లో స్వల్ప మార్పులు చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి సంపత్ కుమార్ తెలిపారు. ఈ నెల 24, 25, 26వ తేదీల్లో జరగాల్సిన 6వ సెమిస్టర్ ఎల్ఎల్‌బీ పరీక్షలు 24, 26, 28 నిర్వహిస్తామన్నారు. మిగతా పరీక్షలు యథావిధిగా కొనసాగుతాయన్నారు. పరీక్షల టైం టేబుల్ కోసం వెబ్‌సైట్‌ను సంప్రదించాలన్నారు.

వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించాలి

● వసతి గృహం సందర్శన ● ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి



గురుకుల పాఠశాలలో రిజిస్టర్ తనిఖీ చేస్తున్న ఎమ్మెల్యే

ఆర్మూర్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించాలని ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. సోమవారం ఆర్మూర్‌లోని వేల్పూర్ సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని సందర్శించారు. ఇటీవల విద్యార్థి గడ్డం సంతోష్ ఆత్మహత్యకు గల కారణాలను ఉపాధ్యాయుల, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు. వసతిగృహంలోని సౌకర్యాలు, విద్యార్థులకు అందించే ఆహారం, నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

పుప్పాల రాజేందర్ సంస్మరణ సభ

కొటార్మూర్‌లో విశాఖకాలనీలో సోమవారం జరిగిన పుప్పాల రాజేందర్ సంస్మరణ సభకు ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి హాజరయ్యారు. రాజేందర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజేందర్ ఆర్ఎస్ఎస్ పట్ల అంకితభావంతో పనిచేసేవాడని హిందువుల పక్షాన నిలబడేవారని కొనియాడారు. ఆయన మృతి ఆర్మూర్ ప్రాంతంలో ఆర్ఎస్ఎస్‌కు తీరని లోటన్నారు. కార్యక్రమలో ఆర్ఎస్ఎస్ ప్రాంత ప్రచారక్ సుధాకర్‌రెడ్డి, వాసుజీ, గణేష్‌జీ , బీజేపీ నాయకులు లోక భూపతిరెడ్డి, జాతీయ పసుపుబోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, శివరాజ్‌కుమార్, బీజేపీ అధికార ప్రతినిధి కలిగోట గంగాదర్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిద్దుల గుట్టపై ప్రత్యేక పూజలు



సిద్దుల గుట్టపై పల్లకి సేవలో పాల్గొన్న భక్తులు

పెర్కిట్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని నవనాథ సిద్దుల గుట్టపై సోమవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై శివాలయంలో పంచామృతాలతో బిల్వ పత్రాలతో సిద్దేశ్వరునికి అభిషేకం చేశారు. అయ్యప్ప, రామాలయం, దుర్గామాత, ఏకశిల స్తంభం వద్ద గల అంజనేయ స్వామి ఆలయంలో భక్తులు పూజలు నిర్వహించారు. నందీశ్వర మహారాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పల్లకీసేవలో భక్తులు ఆర్మూర్ భజన మండలి భక్తులు పాల్గొని పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. భక్తుల సహాయ సహకారాలతో ప్రతీ సోమవారం నిర్వహించే అన్నప్రసాద కార్యక్రమంలో భక్తులు పాల్గొని ప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బి.సుమన్, పీసీ గంగారెడ్డి, కొడిగల మల్లయ్య, బోండ్ల ఆనంద్, ప్రశాంత్ గౌడ్, చందేవి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు రవీందర్ రెడ్డి, మామిడిపల్లి మాజీసర్పంచ్ మారుతి రెడ్డి, ఆలయ అర్చకులు కుమార శర్మ, సిద్దుల గుట్ట సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఘనంగా బోనాల పండుగ



ఆర్మూర్‌లో బోనాలు ఎత్తుకున్న చిన్నారులు

ఆర్మూర్‌టౌన్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని స్మైల్‌దిస్కూల్ చిన్నారులు, ఉపాధ్యాయులు ఘనంగా బోనాల పండుగను నిర్వహించారు. ఉపాధ్యాయులు, చిన్నారులు బోనాలను ఎత్తుకొని మహాలక్ష్మీ ఆలయంలో బోనాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిందూర, సిందుజ, ప్రసన్న, శ్రావణి, స్వప్న పాల్గొన్నారు.

భీమ్‌గల్ : పట్టణ కేంద్రంలోని శ్రీ సరస్వతి విద్యా మదిర్ పాఠశాలలో సోమవారం బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చిన్నారులు, మహిళా ఉపాధ్యాయునిలు బోనాలు ఎత్తుకొని విద్యార్థులు పోతరాజుల వేషదారణతో ఊరేగింపుగా బస్టాండ్ మీదుగా నంది గల్లిలోని పోచమ్మ ఆలయ వద్దకు చేరుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవికుమార్, అడ్మినిస్ట్రేట్ ఆఫీసర్ నర్సారెడ్డి, అకాడమిక్ ఇంచార్జి , మహిళా ఉపాధ్యాయుణిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

బోధన్ : బోధన్ పట్టణంలోని ఉషోదయ మహిళ డిగ్రీ కళాశాలలో సోమవారం విద్యార్థులు, అధ్యాపక బృందం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సమత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణలో బోనాల పండుగ చాలా విశిష్టమైనదని బోనాల పండుగ సాంస్కృతి, సంప్రదాయాలను, విశిష్టతను విద్యార్థులకు వివరించారు. అనంతరం బోనాల పండుగను నిర్వహించారు. గ్రామ దేవతలకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ సూర్యప్రకాష్, దుశ్యంత్, కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర్, హరికృష్ణ, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.



బోధన్‌లో బోనాల పండుగ దృశ్యం



భీమ్‌గల్‌లో బోనాలు ఎత్తుకున్న విద్యార్థులు

వ్యసనాలకు దూరంగా ఉండాలి

● స్వైరోస్ చైర్మన్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



మాట్లాడుతున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

ఆర్మూర్‌టౌన్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): యువత చెడువ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత స్థాయి లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని స్వైరోస్ చైర్మన్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని క్షత్రియఫంక్షన్ హాల్‌లో స్వైరోస్ శిక్షణ తరగతులు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రపంచమంత కృత్రిమమేదస్సు వైపు వెళ్తున్న ఈ రోజుల్లో మనం వాటిని అందిపుచ్చుకొని గొప్ప స్థాయికి రావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో స్వైరోస్ చీఫ్ కన్వీనర్ బలుగురి దుర్గయ్య వైస్ చైర్మన్ బాల ప్రసాద్, స్వైరోస్ రాష్ట్ర అధ్యక్షుడు వీరయ్య, మల్లన్న, ప్రధాన కార్యదర్శి ప్రకాష్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సాయి, దేవన్న, జైపాల్, లక్ష్మణ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

కోటగిరి ఉమ్మడి మండలానికి 945 రేషన్ కార్డులు

కోటగిరి, జూలై 21 (ఆంధ్రజ్యోతి): కోటగిరి ఉమ్మడి మండలానికి కొత్తగా 945 రేషన్‌కార్డులు ప్రభుత్వం జారీ చేసిందని తహసీల్దార్ గంగాధర్ తెలిపారు. మండలానికి 528 రేషన్‌కార్డులు రాగా పొతంగల్ మండలానికి 417 రేషన్ కార్డులు వచ్చాయని అధికారులు పేర్కొన్నారు. మంగళవారం బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ వివరించారు.

టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన డీసీసీబీ చైర్మన్



పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌ను కలిసిన డీసీసీబీ చైర్మన్ రమేష్‌రెడ్డి

వేల్పూర్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్‌ను నిజామాబాద్ ఉమ్మడి జిల్లా సహకార అధ్యక్షుడు కుంట రమేష్‌రెడ్డి సోమవారం హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సహకార బ్యాంక్ అభివృద్ధి పనితీరును మహేష్‌కుమార్ గౌడ్‌కు డీసీసీబీ చైర్మన్ రమేష్‌రెడ్డి వివరించారు. అతి తక్కువ కాలంలో సహకార బ్యాంక్ ఇంతగా అభివృద్ధి చెందినందుకు గాను పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ ప్రత్యేకంగా రమేష్‌రెడ్డిని అభినందించారు. మహారాష్ట్రంలో సహకార బ్యాంక్‌లు రైతులకు బహుళసేవలు అందిస్తున్నాయని త్వరలో ఆ రాష్ట్రంలో పర్యటించి సహకార వ్యవస్థను అధ్యాయనం చేసి మన రాష్ట్రంలో కూడా అటువంటివి అమలు చేయాలని మహేష్‌కుమార్‌గౌడ్ రమేష్‌రెడ్డికి సూచించారు.

నేడు వర్నిలో రేషన్‌కార్డుల పంపిణీ

వర్ని, జూలై 21 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో మంగళవారం కొత్త రేషన్ కార్డుల పంపిణీ జరుగనుంది. బాన్సువాడ ఎమ్మెల్యే పోచా రం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ ఈ కార్డులను పంపిణీ చేయనున్నారు. వర్ని, కోటగిరి, పొతంగల్, రుద్రూరు, చందూర్, మోస్రా మండలాలకు చెందిన లబ్దిదారులు అవకాశాన్ని వినియోగించుకోవాలని తహసీల్దార్ సాయిలు కోరారు.

క్రైం సమాచారం

సౌదీ వెళ్తున్నానని చెప్పిన వ్యక్తి అదృశ్యం



గణేష్

నవీపేట, జూలై 21 (ఆంధ్రజ్యోతి): సౌదీ వెళ్తున్నానని చెప్పిన నిజామాబాద్ మండలం పాల్దాకు చెందిన చిన్నోళ్ల గణేష్ అనే వ్యక్తి ఆచూకీ లేదని ఎస్ఐ వినయ్ తెలిపారు. రెండున్నర నెలల క్రితం గణేష్ తండ్రి లస్మన్న అనారోగ్యంతో మృతిచెందగా సౌదీ నుంచి స్వగ్రామానికి వచ్చాడని ఆయన పేర్కొన్నారు. తిరిగి ఈ నెల 4న సౌదీవెళ్తున్నానని చెప్పి వెళ్లిన గణేష్ సౌదీకి చేరుకోలేదని ఆయన వివరించారు. ఈ విషయంపై భార్య స్రవంతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

యువకుడి అదృశ్యం

రామారెడ్డి, జూలై 21 (ఆంధ్రజ్యోతి): రామారెడ్డి పోలీస్‌స్టేషన్ పరిధిలోని గిద్ద గ్రామంలో ఓ యువకుడు అదృశ్యమైనట్లు రామారెడ్డి ఎస్సై లావణ్య సోమవారం తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం.. గిద్ద గ్రామానికి చెందిన 35ఏళ్ల మావురుగల్ల నవీన్ అనే యువకుడు ఈనెల 19న రాత్రి భార్య సౌజన్యతో గొడవపడ్డాడు. కోపంతో ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. నవీన్ కనిపిస్తే 87126 86152 ఫోన్‌నెంబర్‌కు సమాచారం ఇవ్వాల్సిందిగా ఎస్సై తెలిపారు. నవీన్ కోసం బంధువుల ఇళ్లలో వెతికినా దొరకపోవడంతో సోమవారం నవీన్ అదృశ్యమైనట్లు తల్లి మావూరుగల్ల లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై లావణ్య తెలిపారు.

'అక్రమంగా ఇసుకను తరలిస్తే చర్యలు'



నాళేశ్వర్‌లో గ్రామస్థులతో మాట్లాడుతున్న ఎస్ఐ వినయ్

నవీపేట, జూలై 21(ఆంధ్రజ్యోతి): మండలంలోని నాళేశ్వర్ వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తే తగినచర్యలు తీసుకుంటామని ఎస్ఐ వినయ్ హెచ్చరించారు. సోమవారం మండలంలోని నాళేశ్వర్‌లో గ్రామస్థులతో సమావేశం ఏర్పాటు చేశారు. సైబర్‌నేరాలు, గంజాయిని అరికట్టడంలో పోలీసులకు సహకరించాలని, మత్తుపదార్థాల విషయంలో ఏదైనా సమాచారం తెలిస్తే డయల్ 100, నవీపేట పోలీస్‌స్టేషన్‌కు గాని సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు గ్రామస్థులు, పోలీసుసిబ్బంది పాల్గొన్నారు.

జెండా జాతరకు ఏర్పాట్లు

ఆర్మూర్ టౌన్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో జరిగే జెండా బాలాజీ మందిరంలో సర్వసమాజ్ ప్రజా ఐక్యసమితి ఆధ్వర్యంలో జరిగే జెండా జాతరకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సర్వసమాజ్ అధ్యక్షుడు కొట్టాల సుమన్, కార్యదర్శి కర్తన్ దినేష్‌లు తెలిపారు. సోమవారం జెండా బాలాజీ మందిరంలో జెండా జాతరకు సంబంధించిన బట్ట పూజకు శాస్త్రోత్తంగా నిర్వహించారు. ఈనెల 26న చిన్నజెండా, 27న పెద్ద జెండా మం దిర ఆవరణలో ప్రతిష్ఠాపన చేసి 9 రోజుల పాటు పూజలనందుకొని జాతర నిర్వహిస్తామని సర్వసమాజ్ అధ్యక్ష, కార్యదర్శులు కొట్టాల సుమన్, కర్తన్ దినేష్‌కు తెలిపారు. ఈ కార్యక్రమలో సర్వసమాజ్ సభ్యులు వెంకటేశ్వర్ ఆలయ కమిటి సభ్యులు, పలు కుల సంఘాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు

రెడ్డి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



బోధన్ డివిజన్ రెడ్డి సంఘం నూతన కార్యవర్గం దృశ్యం

బోధన్,జూలై21(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని రైస్‌మిల్ అసోసియేషన్ భవన్‌లో సోమవారం బోధన్ డివిజన్ రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పోతడి గోపాల్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు తలకోటి సాంబిరెడ్డి, ముఖ్య సలహాదారులుగా తూము శరత్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా చల్ల ధనుంజయ్ రెడ్డి, చిన్నోళ్ల సంజీవ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గడ్డం లక్ష్మణ్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీగా కోట గిరారెడ్డిలతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

జలాల్‌బుకారి దర్గా ఉర్సు ఉత్సవ కమిటీ ఎన్నిక



జలాల్ బుకారి దర్గా ఉర్సు ఉత్సవ కమిటీ దృశ్యం

బోధన్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని ప్రసిద్ధి గాంచిన జలాల్ బుకారి దర్గా ఉర్సు ఉత్సవ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఖాజాషర్ఫోద్దీన్, సెక్రెటరీగా ఎం.యూనూస్ పటేల్, ట్రెజరర్‌గా ఎం.హైమద్, ఉపాధ్యక్షులుగా సనా పటేల్, రహీంఖాన్, సోఫియాన్, ఖాజా ఎన్ఆర్ఐ, అలీబేగ్, కరీం రజా, ముఖ్యసలహాదారులుగా మీర్‌ఇలియాజ్ అలీ, జాయింట్ సెక్రెటరీగా షేక్‌హుస్సేని, జాకీర్ హుస్సేన్, అబ్దుల్‌కలీం, అద్నాన్, ఇంతియాజ్, మొసిన్‌లతో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నేడు బీజేపీ మండల కార్యకర్తల సమావేశం

నవీపేట, జూలై 21 (ఆంధ్రజ్యోతి): మండల భారతీయ జనతా పార్టీ కార్యకర్తల సమావేశాన్ని మంగళవారం మండలంలోని పోతంగల్‌లో నిర్వహించనున్నట్లు బీజేపీ మండల ప్రధానకార్యదర్శులు రాజేందర్ గౌడ్, నీరడి భూషణ్‌లు తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు పోతంగల్‌లోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు. సమావేశానికి బీజేపీ కార్యవర్గ సభ్యులు, నిజామాబాద్ జిల్లా ఎన్నికల కన్వీనర్ వీ.మోహన్‌రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, బీజేపీ మండల అధ్యక్షులు సరిన్‌లు హాజరుకానున్నారని వారు పేర్కొన్నారు. కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇన్‌చార్జులు హాజరుకావాలని వారు పేర్కొన్నారు.

సీఎమ్‌ఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



దోంచందలో చెక్కు అందజేస్తున్న నాయకులు

ఏర్గట్ల/డొంకేశ్వర్/ముప్కాల్/ఆలూర్, జులై 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దోంచంద గ్రామానికి చెందిన పాట లక్ష్మీకి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మం జూరై న 24 వేల చెక్కును సోమవారం కాంగ్రెస్ నాయకులు రవి రెడ్డి అందజేశారు. చెక్కు మం జూరుకు కృషిచేసిన రాష్ట్ర యూనియన్ కార్పొరేషన్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

డొంకేశ్వర్ : మండలంలోని తొండాకూర్ గ్రామంలో సోమవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను మం డల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూమేశ్వరెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. తొం డాకూర్ గ్రామానికి చెందిన షేక్ అబ్బాస్‌కు రూ.60వేలు, అలాగే మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన జంగాల అనితకు రూ.2500 వేలు, లక్ష్మీనారాయణకు రూ.60వేలు, మంతెన పద్మకు రూ.40వేల చెక్కులను లబ్ధిదారులు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి వైఎస్ గంగాధర్, దశాగౌడ్, దేవన్న, తదితరులు పాల్గొన్నారు.

ముప్కాల్ : మండలంలోని రెంజర్ల గ్రామానికి చెందిన బాధిత కుటుంబాలకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మగ్గిడి ముత్యంరెడ్డి బాధిత కుటుంబాలకు సోమవారం అందజేశారు. కార్యక్రమంలో డీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం చిన్నారెడ్డి, కాం గ్రెస్ సీనియర్ నాయకులు షరిద్, శేషాద్రి, గూం డ్లసాగర్, రమేష్, ప్రదీప్, స్వర్ణన్ పాల్గొన్నారు.

ఆలూర్ : మండలంలోని గుత్పలో సోమవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. రాస సుశీల, రవితేజ, గడ్డం శోభలు ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందారు. ప్రభుత్వం వీరికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేసింది. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శశికుమార్, రవిగౌడ్, భూమేశ్వర్, ప్రసాద్, విజయ్‌గౌడ్, సాయికుమార్, గంగాధర్, నవీన్ పాల్గొన్నారు.



డొంకేశ్వర్‌లో చెక్కులు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటాలి

● బీఆర్ఎస్ నాయకుడు జుబేర్



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు జుబేర్

కోటగిరి, జూలై 21 (ఆంధ్రజ్యోతి): వచ్చే స్థానికసంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ సత్తాచాటేలా కార్యకర్తలు కృషిచేయాలని బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు జుబేర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ సత్తాచాటేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, దేవేందర్, కిషన్, సమీర్, ఫారూఖ్, నవీన్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబసభ్యులకు పరామర్శ



ఏర్గట్లలో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ముత్యాల సునీల్

ఏర్గట్ల, జూలై 21 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రానికి చెందిన బద్ధం లింగారెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా విషయం తెలుసుకున్న బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్ సోమవారం బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. అలాగే సాయన్న ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శివన్నోల్ల శివకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సోమదేవరెడ్డి, మాజీ ఎంపీటీసీ గడ్డం లింగారెడ్డి, గడ్డం జీవన్, దానం గంగమోహన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

'జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలి'

మోర్తాడ్ , జూలై 21 (ఆంధ్రజ్యోతి): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చట్ట సభ ల్లో బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్‌లు కల్పించాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి మూర్తి డిమాండ్ చేశారు. సోమవారం మోర్తాడ్‌లో ఆయన విలేకరుల తో మాట్లాడారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించాలని, ఇందు కు కేంద్రప్రభుత్వం అనుకూలంగా వ్యవహరించాలని ఆయన అన్నారు. బీసీ గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలని, రాష్ట్రంలో వార్షిక బడ్జెట్‌లో ప్రతీ సంవత్సరం 50 శాతం బీసీలకు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాక ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు రద్దు చేయాలని ఐదుశాతం జనాభా లేని వారికి 10 శాతం రిజర్వేషన్లు కల్పించడం వలన బీసీలు అత్యధికంగా నష్టపోతున్నారన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లులు బీసీ మహిళలకు 50 శాతం సబ్‌కోట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్‌లలో బీసీ మహిళలకు 33 శాతం సబ్‌కోటా కల్పించాలని ఆయ న డిమాండ్ చేశారు. ఈనెల 28న జిల్లా కేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవనంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బీసీల సమావేశం జరుగుతుందని, సమావేశానికి బీసీలు అత్యధికంగా తరలివచ్చి విజయవంతం చేయాలని దాసరిమూర్తి కోరారు.

ధర్పల్లి మండలంలో భూభారతిలో 2,252 దరఖాస్తులు

● టి.శాంత, తహసీల్దార్, ధర్పల్లి



ముఖాముఖి

ప్రశ్న: మండలంలో భూ భారతిలో భాగంగా నిర్వహించిన రైతు సదస్సుల్లో ఎన్ని దరఖాస్తులు వచ్చాయి?

తహసీల్దార్: మండలంలోని 20 గ్రామ పంచాయతీల పరిధి లో 2252 దరఖాస్తులు వచ్చా యి.

ప్ర: ప్రస్తుతం దరఖాస్తుల పరిశీలన ఏ విధంగా జరుగుతున్నాయి?

జ: ఇప్పటికే అర్హులైన 993 మంది రైతులకు నోటీసులు జారీ చేశాం. మిగతా రైతులకు సైతం నోటీసులు ఇచ్చి తదనంతరం విచారణ జరిపి వాస్తవ పరిస్థితులను వివరిస్తాం.

ప్ర: దరఖాస్తు చేసుకున్న రైతుల సమస్యలను ఎప్పటి వరకు పరిష్కరిస్తారు?

జ: రైతులు వివిధ విభాగాల ద్వారా దరఖాస్తులు చేసుకున్నారు. తమ పరిధిలోగల సమస్యల ను ఇక్కడే పరిష్కరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఆర్డీవో, కలెక్టర్‌కు చెందిన రైతు సమస్యలను సంబంధిత అధికారులకు పంపించాం. సాధ్యమైనంత వరకు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాం.

ప్ర: మండలంలో ఇందిరమ్మ ఇళ్లకు ఇసు క, మొరం సమస్య ఏమైనా ఉందా?

జ: అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభం అయ్యాయి. గోవింద్‌పల్లి మినహా మిగతా గ్రామాల్లో ఇసుక కోసం సమస్యలు రాలేవు. గోవింద్‌పల్లిలో ఇసుక కోసం ప్రత్యేకంగా చొరవ తీసుకొని సాధ్యమైనంతవరకు ఒకటి రెండు రోజుల్లో ఇసుక పాయింట్‌ను ఏర్పాటు చేసి వారికి సైతం ఇసుకను అందించి త్వరితగతిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సహకరిస్తాం.

ప్ర: మండలంలో ఎన్ని రేషన్ కార్డులు ఉన్నాయి?

జ: మండలంలో 11వేల 348 రేషన్ కార్డులు ఉండగా కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నాం. అర్హులైన వారు మీసేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలి. విచారణ జరిపి అర్హులైన వారందరికి రేషన్ కార్డులను అందించేందుకు కృషి చేస్తున్నాం.

● (ధర్పల్లి, ఆంధ్రజ్యోతి)

కొండెక్కిన కూరగాయల ధరలు

» సామాన్యులు కొనలేని పరిస్థితి

» నియంత్రణలో అధికారుల విఫలం

కోటగిరి, జూలై 21(ఆంధ్రజ్యోతి): జిల్లాలో కూరగాయల ధరలు రోజురోజుకు విపరీతంగా పెరుగుతున్నాయి. నెల రోజుల క్రితం నిలకడగా ఉన్న ధరలు ప్రస్తుతం రెట్టింపు అయ్యాయి. బీరకాయ, బెండకాయ, చిక్కుడు కాయ, కాప్సికం, మిర్చి, క్యాలీఫ్లవర్ వంటి కూరగాయల ధరలు సెంచరీ దాటాయి. ఇవి నెల క్రితం 40రూపాయలు పలకగా ప్రస్తుతం కిలో 80 నుంచి 100రూపాయల లోపు ఉండడంతో పేద, మధ్య తరగతి వారికి ఏం కొనాలో పాలుపోవడం లేదు. పెరిగిన ధరలతో పేదలు ఇబ్బందులు పడుతున్నారు.

● జిల్లాలో కూరగాయల సాగు అంతంతే

జిల్లాలో కూరగాయల సాగు అంతంత మాత్రంగానే ఉంది. వరుస నష్టాతో రైతులు కూరగాయల సాగుకు దూరమవుతున్నారు. ప్రభుత్వాలు రాయితీలు ఎత్తివేయడం, పెట్టుబడి పెరగడంతో ఉద్యాన సాగు భారంగా మారింది. దీనికి తోడు విత్తన, ఎరువులు, పురుగు మందుల ధరలు పెరిగాయి. జిల్లా రైతులు పంటలు సాగిన కూరగాయల పంట నిల్వ కోల్డ్ స్టోరేజీలు అందుబాటులో లేకపోవడంతో పలువురు బడా వ్యాపారులు కూరగాయల ధరలను విపరీతంగా పెంచుతున్నారు. దీంతో చిరు వ్యాపారులు ధరలు పెంచి కూరగాయలు వినియోగదారులకు అమ్ముతున్నారు. జిల్లాలో కూరగాయల పంటల సాగుకు సరైన సాగునీటి వసతులు లేకపోవడంతో రైతులు ఆసక్తి చూపని పరిస్థితి నెలకొంది. క్రమంగా సాగు విస్తీర్ణం తగ్గుతుండడంతో ఇతర ప్రాంతాల నుండి కూరగాయలు దిగుమతి చేసుకుంటున్నారు. తద్వారా అధిక భారం అవుతుందని వ్యాపారులు పేర్కొంటున్నారు.

● ఇబ్బందుల్లో పేదలు

వర్షాకాలం ప్రారంభమై నెల రోజులు గడిచిన ధరలు తగ్గకపోగా కొద్ది రోజులుగా ధరలు పెరుగుతున్నాయి. గడిచిన పదేళ్లుగా మే, జూన్, జూలై నెలల్లో కూరగాయల ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. జిల్లాలో జూన్‌లో సాధారణ వర్షాలు కురిశాయి. అక్కడక్కడ టమాట, ఇతర కూరగాయల సాగు కోసం నారు పోశారు. జూలైలో వర్షాలు కురిస్తే కూరగాయలు సాగు చేసే అవకాశం ఉంది. సరైన వర్షాలు లేకపోవడంతో కూరగాయల సాగు సైతం అంతంతగానే మారే అవకాశం ఉంది. దీంతో ఇతర ప్రాంతాల నుండి కూరగాయలు బహిరంగ మార్కెట్‌కు, వారంతపు సంతలకు అధిక ధరలు వెచ్చించి తీసుకురావాల్సి వస్తుంది.



కోటగిరిలో వారంతపు సంత దృశ్యం

● జిల్లాలో కూరగాయల ధరలు

జిల్లాలో కూరగాయల ధరలు విపరీతంగా పెరిగాయి. టమాట గత నెలలో 30రూపాయలు ఉండగా ప్రస్తుతం 50రూపాయలకు పెరిగింది. బెండకాయ 30నుంచి 40, పచ్చిమిర్చి 80నుండి 100రూపాయలు, వంకాయ 40నుండి 80రూపాయల వరకు, కాకరకాయ 40నుంచి 80రూపాయలు, క్యాలీఫ్లవర్ 60నుంచి 100రూపాయలు, దొండకాయ 30నుంచి 60రూపాయలు, బీరకాయ 60నుంచి 100రూపాయలకుపైగా, చిక్కుడు కాయ 60నుంచి 100 రూపాయలకు పెరిగింది.

● బోధన్ డివిజన్‌లో తగ్గిన కూరగాయల సాగు విస్తీర్ణం

బోధన్ డివిజన్‌లో కూరగాయల సాగు విస్తీర్ణం తగ్గింది. సాలూర మండలంలోని హున్స, మందర్నా, పోతంగల్ మండలంలోని పోతంగల్, జల్లాపల్లి, కొడిచర్ల, కోటగిరి మండలంలోని ఎత్తొండ, యాద్గార్‌పూర్, రుద్రూరు మండలంలోని రుద్రూర్, వర్ని మండలంలోని పలు గ్రామాల్లో కూరగాయల సాగు విస్తీర్ణం ఎక్కువగా ఉండేది. వర్షాకాలం సీజన్ ప్రారంభమైన నెలన్నర రోజులు కావస్తున్న సరైన వర్షాలు లేకపోవడంతో కూరగాయల సాగుకు రైతులు వెనుకాడుతున్నారు. మరోవైపు కూరగాయల సాగును ప్రోత్సహించడంలో, రాయితీలు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడం కూరగాయలు సాగు చేసే రైతులకు ఆశానిపాతంగా మారింది.

● సరిపడా కూరగాయలు కొనలేకపోతున్నాం

ఒడ్డెమ్మ, వ్యవసాయ కూలీ, వల్లభాపూర్



ప్రస్తుతం మార్కెట్‌లో కూరగాయలు ధరలు చూస్తుంటే భయంగా ఉంది. పొద్దంత కూలీ పని చేసిన ఇంటికి సరిపడా కూరగాయలు కొనలేకపోతున్నాం. రోజంత పని చేస్తే కూలీ 300రూపాయలు వస్తుండగా కూరగాయలు కొనడానికి అంతకు మించి ఖర్చు అవుతుంది. పెరిగిన కూరగాయల ధరలతో ఆర్థిక భారం పడుతుంది.

● కూరగాయల ధరలను నియంత్రించాలి

- స్వరూప, గృహిణి, కోటగిరి



ప్రస్తుతం కూరగాయల ధరలు విపరీతంగా పెరిగాయి. కూరగాయల ధరల నియంత్రణకు అధికారులు చర్యలు తీసుకోవాలి. పేద, మధ్య తరగతి ప్రజలు కూరగాయలు కొనలేని పరిస్థితి ఉంది. కిలోకు బదులు పావుకిలోతో సరిపెట్టుకోవాల్సి వస్తుంది.



గ్రామాల్లో, తండాల్లో చాటింపు దృశ్యం

పులులు తిరుగుతున్నాయి జాగ్రత్త

● ఫారెస్టు అధికారులు

రామారెడ్డి, జూలై 21 (ఆంధ్రజ్యోతి): రామారెడ్డి మండలం స్కూల్ తండా, గోకుల్ తండాల్లో పెద్దపులి, చిరుతపులి సంచరిస్తున్న విషయం అందరికి తెలిసిందే. కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం స్కూల్ తండాలో గత శనివారం 110 ఆవులు ఉండగా కేవలం ఒకే ఆవును పెద్దపులి చంపేసింది. పెద్దపులి కోసం పది రోజులుగా ఫారెస్టు అధికారులు గాలింపులు చేపట్టారు. ఇది సంచారంతో ప్రజలు ఆందోళన నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలని అధికారులు నిర్వహిస్తున్నారు. పెద్దపులి, చిరుత పురుగులు తిరుగుతున్నాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసరమైతే తప్ప అడవి ప్రాంతాలకు వెళ్లొద్దని అంటూ చాటిస్తున్నారు.

● పది రోజులుగా

గ్రామాల్లో, తండాల్లో హల్‌చల్

రామారెడ్డి మండలంలో పది రోజులుగా పెద్దపులి, చిరుత పులుల జాడ అడవి శాఖ అధికారులు అడవుల్లో గాలిస్తున్నారు. తాజాగా చిరుత పులి రామారెడ్డి మండలం గోకుల్ తండాలో లేగ దూడపై దాడి చేయడంతో గ్రామాల్లో, తండాల్లో ఇప్పటికే అడవిశాఖ అధికారులు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా అడవులు దగ్గర ఉన్న గ్రామాలు, తండాలు చాలా అప్రమత్తంగా ఉండాలని గ్రామాల్లో, తండాల్లో తిరుగుతూ సూచిస్తున్నారు.

● రాత్రి వేళ బయటకు రావద్దు

అత్యవసరమైతే తప్ప గ్రామస్తులు రాత్రి వేళల్లో బయటకు రావద్దని అటవీ శాఖ అధికారులు గ్రామాల్లో, తండాల్లో సూచిస్తున్నారు. రాత్రి వేళల్లో దాడులు చేసే అవకాశం ఉందని ప్రజలకు వివరించారు. ఇదే విషయాన్ని గ్రామాల్లో, తండాల్లో దండోరా ద్వారా, అడవి శాఖ అధికారులు మైకు ద్వారా ప్రజలకు తెలియజేశారు. ప్రజలు పోలీసులు ఫారెస్టు అధికారుల సలహాలు, సూచనలు, పద్ధతులు పాటించాలని ఫారెస్టు రేంజ్ అధికారి దివ్య పేర్కొన్నారు.

మొరం అక్రమంగా తరలిస్తున్న టిప్పర్‌లు పట్టివేత

డిచ్‌పల్లి, జూలై 21 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా మొరం తరలిస్తు అనుమతులు లేకుండా తిరుగుతున్న రెండు టిప్పర్‌లను సోమవారం టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నట్లు ఎస్సై ఎండీ షరీఫ్ తెలిపారు. టాస్క్‌ఫోర్స్ పోలీసుల ఫిర్యాదు మేరకు అక్రమ మొరం టిప్పర్‌లపై కేసు నమోదు చేశామన్నారు. దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

వెదురు సాగు.. బహు బాగు

» కేంద్ర ప్రభుత్వం ద్వారా 50 శాతం రాయితీ

» 30 ఏళ్ల వరకు దిగుబడి

» నేరుగా విక్రయించుకునే అవకాశం

ఏర్గట్ల, జులై 21 (ఆంధ్రజ్యోతి): వెదురు సాగు రైతులకు లాభదాయకంగా ఉంటుందని, సాగుకు ఉద్యాన శాఖ ద్వారా కేంద్ర ప్రభుత్వం రాయితీ కల్పిస్తోందని, వీటిని సాగు చేసుకొని నేరుగా విక్రయించుకొని లాభాలు పొందవచ్చని ఉద్యాన శాఖ అధికారులు తెలుపుతున్నారు. ఒక్కో రైతు గరిష్ఠంగా ఐదు ఎకరాల వరకు వీటిని సాగుచేసుకోవచ్చు. ఒక్కసారి సాగు చేస్తే 30 ఏళ్ల వరకు దిగుబడి వస్తుంది. ఆసక్తి ఉన్న రైతులకు 50 శాతం రాయితీ కేంద్ర ప్రభుత్వం ద్వారా రాయితీ పొందచ్చు. వెదురు సాగుపై ఉద్యాన శాఖ బాల్కొండ డివిజన్ అధికారి రుద్ర వినాయక్ పలు అంశాలు ముందుంచారు. బ్లాక్ ప్లాంటేషన్‌లో వెదురు మొక్కలను రైతులు తమన పొలాల్లో పూర్తి విస్తీర్ణంలో ఎకరాకు 100 మొక్కలు నాటు కోవచ్చని, ఎకరా సాగుకు రూ. 40 వేల ఖర్చు కాగా అందులో ప్రభుత్వం 50 శాతం రాయితీని అందిస్తోందని, తొలి యేడాది రూ.10 వేలు, రెండో యేడాది 6 వేలు, మూడో యేడాది 4 వేలు రాయితీ కేంద్ర ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. అలాగే బౌండరీ ప్లాంటేషన్ పద్ధతిలో రైతులు పొలం గట్టు చుట్టూ ఎకరాకు 180 మొక్కలు నాటుకోవచ్చని, మొదటి యేడాది రూ.7వేల800, రెండో యేడాది 4వేల680, మూడో యేడాది రూ.3వేల120 రాయితీని ప్రభుత్వం అందిస్తుందని అధికారులు తెలుపుతున్నారు.

నాలుగో ఏడాది నుంచి ఆదాయం

ఎలాంటి రసాయన ఎరువులు, క్రిమి సంహారక మందు లను వినియోగించ కుండా బంజరు భూముల్లో తక్కువ నీటి తో వెదురు సాగు చేయవచ్చు. నాటిన నాలుగో ఏడాది నుంచి 30 ఏళ్ల వరకు ప్రతీ నెల ఎకరాకు 10 వేల ఆదా యం రైతులకు సమకూరు తుంది. ఇటీవల అడవి చెట్ల జాబితా నుంచి వెదు రును తీసేయడం వల్ల రైతులు వెదురు బొంగు లను మార్కెట్‌లో నేరుగా అమ్ముకోవడంతో పాటు మంచి లాభాలు పొందడానికి అవకాశాలున్నాయి.



వెదురు వనం



రుద్ర వినాయక్, అధికారి



అమ్మకానికి సిద్ధంగా ఉన్న వెదురు



కోతకు సిద్ధంగా ఉన్న వెదురు

ఆలూర్ వీడీసీ ఆధ్వర్యంలో వినాయక చవితి ఏర్పాట్లపై సమీక్ష

» అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు నిబంధనలు

» ఇతర గ్రామాలకు ఆదర్శం



ఆలూర్‌లో సమావేశమైన వీడీసీ సభ్యులు, యువకులు

ఆర్మూర్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో సోమవారం గ్రామాభివృద్ధి కమిటి ఆ ధ్వర్యంలో వినాయక చవితి ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. వినాయక చవితి సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ఆలూర్ గ్రామాభివృద్ధి కమి టీ ముందస్తుగా నిబంధనలను విధించింది. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఊరేగింపు సమయంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ఉత్సవాల సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా ఆలూర్ వీ డీసీ సభ్యులు వివిధ యువజన సంఘాలతో స మావేశం నిర్వహించింది. వినాయక చవితి ఊ రేగింపు సందర్భంగా పాటించవల్సిన నియమాలు, క్రమశిక్షణ అంశాలపై చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో వీడీసీ అధ్యక్షుడు బార్ల ముత్యం రెడ్డి, నవనీత్, నరే ష్, గంగారెడ్డి, గంగాధర్, యువకులు, వీడీసీ స భ్యులు పాల్గొన్నారు.

బీమా.. మరో నాలుగేళ్లు ధీమా

కోటగిరి, జూలై 21 (ఆంధ్రజ్యోతి): ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణాలు ఇస్తుంది. ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు వారి సంక్షేమానికి అనేక కార్యక్రమాలు అమలుపరుస్తుంది. ఇందిర మహిళ శక్తి పథకం ద్వారా కోటి మందిని కోటీశ్వరులుగా మార్చేందుకు కృషి చేస్తుంది. సంఘంలోని సభ్యురాలు ప్రమాదవశాత్తు మృతి చెందితే రూ.10లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించే ఉచిత బీమా పథకాన్ని గత ఏడాది నుంచి అమలు చేస్తున్నారు. ప్రభుత్వం తాజాగా ఈ పథకాన్ని మరో నాలుగేళ్ల పాటు అంటే 2029వరకు పొడిగించింది. సభ్యురాలైన మహిళ ప్రమాదవశాత్తు చనిపోతే బీమా కంపెనీ రూ.10లక్షల పరిహారం చెల్లించేది. ఇప్పుడు బీమా కంపెనీ నుంచి కాకుండా ప్రభుత్వమే రూ.10లక్షల ఆర్థిక సాయం చేస్తుంది. ఇది మహిళలకు ఎంతో ఉపయోగపడనుంది.

● ప్రీమియం చెల్లించకుండానే..

ప్రమాద బీమా పథకానికి సభ్యులు ఎలాంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు. సంఘంలో సభ్యురాలైతే చాలు ఈ పథకం వర్తిస్తుంది. పరిహారం కింద వచ్చిన మొత్తాన్ని సభ్యురాలి నామిని బ్యాంక్ ఖాతాలో జమ చేస్తారు. దీంతో పాటు రుణ బీమా పథకాన్ని అమలు చేస్తున్నారు. ఈ పథకం ఉచితమే. లోన్ బీమా పథకంలో స్త్రీనిధి నుంచి రుణాలు పొందిన వారు ఏ కారణంచేతనైన చనిపోతే వారు తీసుకున్న దాంట్లో గరిష్ఠంగా రూ.2లక్షలు మాఫీ చేసేవారు. అలాగే చెల్లించిన రుణ మొత్తాన్ని నామినికి తిరిగి చెల్లించే వారు. ప్రస్తుతం ఈ లోన్ బీమా పథకాన్ని బ్యాంకు లింకేజీ రుణాలు తీసుకున్న మహిళలకు వర్తింపజేస్తున్నారు. దీనికి ఎలాంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు.

● కోటగిరి ఉమ్మడి మండలంలో 1,010 స్వయం సహాయక సంఘాలు ఉన్నాయి. ఇందులో సభ్యులు 10వేల మంది ఉన్నారు. సాధారణ రుణాలు 52కోట్లు ఇవ్వగా, స్త్రీనిధి కింద 7కోట్ల రూపాయల రుణాలు అందించారు. ప్రతి మహిళకు డ్వాక్రా రుణాలు అందించేలా ఐకేపీ అధికారులు కృషి చేస్తుండటం మహిళల ఆర్థిక స్వాలంభనకు దోహదపడుతుంది.

కంకర వేశారు.. రోడ్డు పనులు మరిచారు

» ఇబ్బందులు పడుతున్న నారాయణపేట్ గ్రామస్థులు



రోడ్డుపై కంకర పోయగా ఇరువైపులా పేరుకుపోయిన కంకర దృశ్యం

జక్రాన్‌పల్లి, జూలై 21 (ఆంధ్రజ్యోతి): రోడ్డుపై బీటీ రోడ్డు చేపట్టేందుకు కంకర పోసి నేర్పారు. దీంతో బీటీ రోడ్డు పనులు చేపట్టలేదు. వివరాల్లోకి వెళ్తే జక్రాన్‌పల్లి మండలం నారాయణపేట్ గ్రామంలో వెంకటేశ్వర్ ఆలయం నుంచి గ్రామం నుంచి అర్గుల్ వైపు వెళ్లే గ్రామం చివరి వరకు రోడ్డుపై బీటీ రోడ్డు చేపట్టేందుకు కంకర పోసి రోడ్డుపై నేర్పారు. ఈ రోడ్డుపై బీటీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టలేదు. గ్రామంలోకి రాగానే ఈ రోడ్డుపై ఇరువైపులా వెళ్లే వాహనదారులు, ప్రజలు, గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కంకర వేసి ఉన్న ఈ రోడ్డుపై వెంటనే బీటీ రోడ్డు పనులు చేపట్టాలని ప్రజలు, గ్రామస్థులు కోరుతున్నారు.

పాముల కాలం.. జర జాగ్రత్త!

» వానాకాలంలో పొంచి ఉన్న ముప్పు

» విష పురుగులతో ప్రాణాపాయం

» ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరి

రుద్రూరు, జూలై 21 (ఆంధ్రజ్యోతి): వానాకాలం ప్రారంభం కాగానే ఖాళీ స్థలాలు చిత్తడిగా మారుతాయి. నీటి మడుగులు ఏర్పడి కప్పలు సంచరిస్తుంటాయి. అంతేకాకుండా ఆ ప్రాంతంలో గడ్డి మొలుస్తుంది. ఈ క్రమంలో ఆయా ప్రదేశాల్లో విష పురుగులు సంచరించే అవకాశం ఉంటుంది. ఏ మాత్రం పొరపాటున ఉన్న కాటేసే ప్రమాదం ఉంటుంది. అందుకే అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా రైతులు, కూలీలు అటవీ ప్రాంతాలకు దగ్గరగా ఉండే వారు నివాసాలకు సమీపంలో ఉన్న వారు జాగ్రత్తగా మెలగాలి. గ్రామీణ ప్రాంతాల్లో పాములు ఎక్కువగా సంచరిస్తుంటాయి. గుడ్లను ఈ కాలంలో పిల్లలను చేస్తాయి. కప్పలు కూడా బయటకు వచ్చే కాలం ఇదే అందుకు వాటిని వేటాడేందుకు పాములు తిరుగుతుంటాయి. అటవీ ప్రాంతాల్లో పొలం గట్లలో పొలాల్లో ఎక్కువగా తిరుగుతుంటాయి. మన ప్రాంతాల్లో తాచుపాము, కట్లపాము, రక్తపింజన తదితర విషపూరిత పాములు ఎక్కువగా ఉండగా వాటి కాటుకు గురైన బాధితులకు వెంటనే వైద్యం అందకపోతే ప్రాణాలు పోయే ప్రమాదం కూడా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు.

● పాము ఎప్పుడు కాటేస్తుంది అంటే..

పొలం గట్లు, కాలువ గట్లు, పశువుల పాకలు, గుబురు ప్రదేశాలు, పొదలు, గడ్డివాములు, పాడుబడిన ఇల్లు, కట్టెలు, పెంటదిబ్బల్లో విష పురుగులు, బల్లులు, తొండలను వేటాడి తింటాయి. ఇలాంటి ప్రాణులు అక్కడ ఎక్కువగా సంచరిస్తుంటాయి. పాములు కూడా అక్కడే తిష్టవేసి స్థాయి పాములకు చెవులు వినపడటం అప్పటికి వాటి శరీరం కింద ఆ భాగంగా ఉండే ప్రత్యేక శబ్దం ప్రకంపనలను గ్రహిస్తాయి. వేడి ప్రవహించే జంతువులు మనుషులు గుర్తించి కాటేస్తాయి. సాధారణంగా పంట పొలాల్లో తిరిగే పాములు చాలా వరకు విషపూరితం కావు. పాములకు ప్రాణ భయం ఉన్నప్పుడు ఏకాంతానికి భంగం కలిగినప్పుడు వాటిని వేటాడేటప్పుడు మాత్రమే కాటేస్తాయి.

● పాముల విష ప్రభావం

కట్ల పాము కాటేసిన క్షణాల్లో విషం రక్త కణాల్లో కలుస్తుంది. ప్రమాద తీవ్రతను దృష్టిలో ఉంచుకుని వెంటనే ఆసుపత్రిలో చేర్చాలి. నాగు పాము కాటేసిన 15 నిమిషాల్లో శరీరంలోకి విషం ఎక్కుతుంది. రక్తపింజర కాటేసిన రెండు గంటల తర్వాత విషం శరీరంలోకి ఎక్కుతుంది. అలాగే జెర్రిపోతు విషం ఉండదు. అయితే కాటు వేసిన చోట చికిత్స చేయించడానికిఆసుపత్రికి తీసుకెళ్లాలి.



● విష పూరిత పాము కరిస్తే కనిపించే లక్షణాలు

శరీరమంతా నీలి రంగులోకి మారుతుంది. రక్తపోటు తక్కువగా ఉంటే స్పృహ కోల్పోతారు. పాము కరిచిన చోట నొప్పి వాపు ఉంటుంది. కొందరిలో పొక్కులు దద్దుర్లు కనిపిస్తాయి. నోటి నుంచి నురుగు వస్తుంది. ఆయాస పడతారు. శరీరమంతా చెమటలు పట్టి కోమాలోకి వెళ్తారు. గుండె సాధారణ స్థాయి కన్నా రెట్టింపుగా కొట్టుకుంటుంది.

● తీసుకోవాల్సిన జాగ్రత్తలు

● రాత్రి సమయాల్లో పొలాల్లో తిరిగే వాళ్లు అక్కడ నిద్రించే వారు టార్చ్‌లైట్ ఉంచుకోవాలి.

● ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాలి.

● పెట్రోల్, కిరోసిన్, వెల్లుల్లి వాసనకు పాములు భరించలేవు. పాములు ఎక్కువగా ఉండే చోట సమయానుకూలంగా వీటిని ఉపయోగించాలి.

● రాత్రి సమయంలో గడ్డివాములో రోజు తిరిగే రైతులు కూలీలు మోకాళ్ల దాకా రబ్బరు బూట్లు ధరించడం మంచిది.

● గడ్డిలో పని చేసేవారు తొడగాలి.

● ఇల్లు కార్యాలయాల్లో పొదలు లేకుండా చూసుకోవాలి.

● పాము కాటుకు గురైన వ్యక్తి ఆందోళన చెందకుండా ఉండాలి. పక్కన ఎవరైనా ఉంటే బాధితులకు ధైర్యం చెప్పేందుకు ప్రయత్నించాలి.

● కాటు వేసిన పైభాగంలో వెంటనే తాడు గుడ్డతో లేదా గడ్డితో కొంత శరీరంలో రక్త సరఫరా కాకుండా బిగించి కట్టాలి.

● కాటు వేసిన శరీరంపై భాగంలో పదునైన బ్లేడ్‌తో కాటు చేసి ఈ రక్తం కారనివ్వాలి.

● పాముకాటుకు గురైన వ్యక్తిని నిపించవద్దు. పరుగు పెట్టించవద్దు.

● పసర్లు నాటు మందులు మాత్రలు అని కాలయాపన చేయకుండా తక్షణమే దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తీసుకెళ్లాలి.

● పాముకాటుకు గురైన వారు ఆసుపత్రిలోకి వెళ్లి ఏ పాము కరిచింది. స్పష్టంగా చెబితే దానికి సంబంధించిన చికిత్సను ప్రారంభిస్తారు.

పాము కరిచినప్పుడు ఆందోళన చెందవద్దు

- డాక్టర్ ఆయేషా సిద్ధిఖీ, రుద్రూర్ వైద్యాధికారి



పాము కాటుకు గురైన వ్యక్తి ఆందోళన చెందవద్దు. ఆసుపత్రిలో పాముకాటుకు సంబంధించిన యాంటీ స్నేక్ వినయ్ ఇంజక్షన్లు అందుబాటులో ఉన్నాయి. పాము కరిచిన వెంటనే ఆలస్యం చేయకుండా ఆసుపత్రికి తీసుకెళ్లాలి. ముఖ్యంగా వర్షాకాలంలో పాములు ఎక్కువగా సంచరిస్తాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి.



దాశరథి విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

తెలంగాణ విప్లవ సారథి దాశరథి

● బ్రాహ్మణ సంక్షేమ వేదిక రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు

నిజామాబాద్ కల్చరల్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఉద్యమంలో ఉద్యమ స్ఫూర్తిని నింపిన దాశరథి కృష్ణమాచార్య తెలంగాణ విప్లవ సారథి అని బ్రాహ్మణ సంక్షేమ వేదిక రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యుగేందర్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని దాశరథి గడిపిన జైలులో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నా తెలంగాణ కోటి రతనాల వీణ ఇప్పటికీ గోడలపై ప్రతిధ్వనిస్తుంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, సభ్యులు సముద్రాల మధుసూదనచార్య, శ్రీనివాసచార్య, దాశరథి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

దాశరథి కృష్ణమాచార్య పురస్కారాల అందజేత..

దాశరథి కృష్ణమాచార్య శతజయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని రైల్వే స్టేషన్ గీతాభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్వర సౌరభం కళా సంస్థ ఆధ్వర్యంలో జరిగిన జయంతిలో దాశరథి పురస్కారాలను అందజేశారు. వక్తలు మాట్లాడుతూ.. దాశరథి చేసిన సేవలను ఉద్యమస్ఫూర్తిని కొనియాడారు. దాశరథి రచించిన సినీ గేయాలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వీపీ చందన్‌రావు, సముద్రాల రాములు, కాసర్ల నరేష్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి



మాట్లాడుతున్న ప్రధాన కార్యదర్శి ఓమయ్య

నిజామాబాద్ కల్చరల్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): పేద బలహీన వర్గాలైనటువంటి మధ్యాహ్న భోజన కార్మికుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు కార్మికులకు రావాల్సిన పెండింగ్ బిల్లులపై ఉదాసీనత వైఖరిని అవలంబిస్తున్నాయని, మధ్యాహ్న భోజన కార్మిక పెండింగ్ బిల్లులు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓమయ్య డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాఠశాలలో పిల్లల హాజరు శాతాన్ని పెంచుతూ ప్రభుత్వానికి మంచి పేరు తెస్తున్న కార్మికుల పట్ల ప్రభుత్వాలు శ్రద్ధ చూపడం లేదని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 7కోట్ల రూపాయల పెండింగ్ బిల్లులు విడుదల కావాల్సి ఉందని అన్నారు. పెండింగ్ బిల్లుల సమస్యకై ఈ నెల 30 నుంచి ఆగస్టు 2 వరకు జిల్లా కేంద్రంలోని ధర్నాచౌక్ వద్ద రిలే నిరాహార దీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నిరాహార దీక్షలో పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు సాయన్న, ఉపాధ్యక్షుడు నాగలక్ష్మి, కోశాధికారి బాల్‌రాజు, లక్ష్మి, గంగామణి, సాయమ్మ, లత, వీరేశం, తదితరులు పాల్గొన్నారు.

42 శాతం రిజర్వేషన్ పెంచడాన్ని స్వాగతిస్తున్నాం

● బీసీటీయూ జిల్లా అధ్యక్షుడు మాడవేడి వినోద్‌కుమార్

సుభాష్‌నగర్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్ పెంచడాన్ని స్వాగతిస్తున్నామని బీసీటీయూ జిల్లా అధ్యక్షుడు మాడవేడి వినోద్‌కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని వినాయక్‌నగర్‌లోగల బీసీటీయూ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018 పంచాయతీ రాజ్ చట్టాన్ని సవరించి బీసీలకు ఆర్డినెన్స్ ద్వారా రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం అభినందనీయమన్నారు. ఇది గల్లీ నుంచి ఢిల్లీ వరకు బీసీల పోరాట ఫలితం అని బీసీల విజయం అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి ఫలితం అన్నారు. ఉపాధ్యాయులు పదవీ విరమణ చెందడం వల్ల అనేక గెజిటెడ్ ఉపాధ్యాయ మరియు స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నందున వెంటనే ప్రమోషన్‌లు, బదిలీలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. బీసీలకు ప్రమోషన్‌లలో రిజర్వేషన్లు అమలు చేయాలని క్రిమిలేయర్ విధానాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 7న గోవాలో 10వేల మంది బీసీ ప్రతినిధులతో ఓబీసీ మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశంలో అన్ని రాష్ట్రాల నుంచి బీసీలు పెద్ద ఎత్తున పాల్గొననున్నారని జిల్లా నుంచి అధిక సంఖ్యలో ఉద్యోగ ఉపాధ్యాయులు సభకు హాజరుకావాలని అన్నారు. ఈ సమావేశంలో బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవాపురం గోపాలకృష్ణ, అసోసియేట్ అధ్యక్షుడు మోహన్, గౌరవ అధ్యక్షుడు బాబు, కార్యనిర్వాహక అధ్యక్షుడు కొట్టాల రామకృష్ణ, ఉపాధ్యక్షుడు విజయ్‌కుమార్, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యూఐ నాయకుడిని ఉరి తీయాలి

● ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు

సుభాష్‌నగర్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): ఒడిస్సా రాష్ట్రంలో విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడిన ఎన్ఎస్‌యూఐ నాయకుడిని ఉరి తీయాలని ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు శివ, ఇందూర్ విభాగ్ కన్వీనర్ శశి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఏబీవీపీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థి నాయకుల పేరుతో ఎన్ఎస్‌యూఐ లీడర్లు అమ్మాయిలను అత్యాచారం చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఎన్ఎస్‌యూఐ నాయకుల అత్యాచారాలపై రాహుల్‌గాంధీ నోరు విప్పాలన్నారు. ఎన్ఎస్‌యూఐ విద్యార్థి సంఘాన్ని దేశవ్యాప్తంగా బ్యాన్ చేయాలని అసాంఘిక పనుల్లో పాల్గొంటున్న నాయకులను ఉరితీసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ కమిటీ మెంబర్ అమృతచారి, తెలంగాణ యూనివర్సిటీ అధ్యక్షుడు సాయికుమార్, నిర్మల్ జిల్లా కన్వీనర్ దినేష్, ఏబీవీపీ నాయకులు అల్తాఫ్, ఆకాష్ అజయ్ పాల్గొన్నారు.

పదేళ్లలో ఒక్క రేషన్ కార్డూ ఇవ్వలే

(ఐదో పేజీ తరువాయి)

ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. రేషన్ కార్డు కోసం దళారులను నమ్మవద్దని మీసేవాలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. రేషన్ కార్డు ఇప్పిస్తామని ఎవరైనా డబ్బులు అడిగితే ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు రేషన్ కార్డుకు ప్రామాణికం అని గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసి రేషన్ కార్డు ఇవ్వలేక సంక్షేమ పథకాలకు ప్రజలను దూరం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే ఇందిరమ్మ ఇళ్లకు సహకారం అయ్యిందని పేద ప్రజల కల సొంతింటి కల నెరవేరిందన్నారు. రూరల్‌లో 3500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం దశలో ఉన్నాయని అన్నారు. అనంతరం తిర్మన్‌పల్లిలో నూతన రేషన్ కార్డులు మంజూరైన లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, శేఖర్‌గౌడ్, ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్, పార్టీ అధ్యక్షుడు నవీన్‌గౌడ్, సంతోష్‌రెడ్డి, ఇమ్మడి గోపి, చింతల కిషన్, చింతలపల్లి గోవర్ధన్, ఆర్డీవో రాజేందర్, డీసీఎస్‌వో శ్రీనివాస్, తహశీల్దార్ వెంకట్రావ్, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు

'స్వచ్ఛత'లో ముందడుగు

- ర్యాంకు పెరిగినా ఇంకా మెరుగవ్వాల్సిందే..
- స్వచ్ఛ సర్వేక్షన్‌లో ర్యాంకుల ప్రకటన
- జాతీయ స్థాయిలో 74వ ర్యాంకు సాధించిన నగర పాలక సంస్థ
- బోధన్‌కు 283, ఆర్మూర్‌కు 318, భీంగల్‌కు 1325 ర్యాంకులు



మురికి కాలువను శుభ్రం చేస్తున్న కార్మికులు

నిజామాబాద్, జూలై 21 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): కేంద్ర ప్రభుత్వం 2024-25 సంవత్సరానికి గాను స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకులను ఇటీవల ప్రకటించింది. దేశవ్యాప్తంగా అత్యంత పరిశుభ్రమైన పట్టణాల జాబితాను విడుదల చేస్తూ వాటికి వచ్చిన పాయింట్ల ఆధారంగా ర్యాంకులను ప్రకటించింది. జిల్లాలోని నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీలు గత ఏడాది వచ్చిన ర్యాంకుల కంటే ఈసారి మెరుగైన ర్యాంకులు సాధించినప్పటికీ రాష్ట్రంలోని ఇతర కార్పొరేషన్లు, మున్సిపాలిటీల కంటే తక్కువ ర్యాంకును సాధించాయి. 3లక్షల నుంచి 10లక్షలలోపు జనాభా కలిగిన పెద్ద పట్టణాల జాబితాలో వరంగల్ కార్పొరేషన్ స్టార్ పాయింట్‌తో పాటు ఓడీఎఫ్ ప్లస్ ప్లస్ (చెత్తలేని నగరం) జాతీయ స్థాయిలో 22వ ర్యాంకుతో పాటు రాష్ట్రస్థాయిలో 4వ ర్యాంకు సాధించింది. కరీంనగర్ నగర పాలక సంస్థ వాటర్ ప్లస్ కేటగిరిలో రాష్ట్రస్థాయిలో 14వ ర్యాంకు సాధించగా జాతీయ స్థాయిలో మాత్రం తక్కువ ర్యాంకు సాధించింది. నిజామాబాద్ నగర పాలక సంస్థ గత ఏడాదికంటే మెరుగైన ర్యాంకును సాధించినప్పటికీ రాష్ట్రస్థాయిలో 79వ ర్యాంకు, జాతీయ స్థాయిలో 74వ ర్యాంకుకు పరిమితమైంది. బోధన్ మున్సిపాలిటీకి జాతీయ స్థాయిలో 283వ ర్యాంకు, రాష్ట్రస్థాయిలో 43వ ర్యాంకు వచ్చింది. ఆర్మూర్ మున్సిపాలిటీ గత ఏడాదికంటే ఈ యేడాది మెరుగైన ర్యాంకు సాధించింది. గత ఏడాది రాష్ట్రస్థాయిలో 31వ ర్యాంకు, జాతీయ స్థాయిలో 709వ ర్యాంకు సాధించగా ఈయేడాది రాష్ట్రస్థాయిలో 29వ ర్యాంకు, జాతీయ స్థాయిలో 318వ ర్యాంకు సాధించింది. చెత్త సేకరణతో పాటు తడి చెత్త పొడి చెత్తను వేరు చేయడం ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ, చెత్త ఉత్పత్తి, ఉత్పత్తి అయిన చెత్తను ఎరువుగా మార్చే ప్రక్రియను బట్టి వాటికి వచ్చిన పాయింట్ల ఆధారంగా ర్యాంకులను కేటాయిస్తారు. గతంలో కంటే నిజామాబాద్ నగర పాలక సంస్థ మెరుగైన ర్యాంకులు సాధించినప్పటికీ ఇంకా మెరుగైన ర్యాంకులు సాధించే దిశగా పనిచేయాల్సి ఉంది. బోధన్, ఆర్మూర్ మున్సిపాలిటీలు ఇంకా ఇంటింటి చెత్త సేకరణ, చెత్త ఉత్పత్తి విషయాల్లో మెరుగైన ఫలితాలు సాధించాల్సి ఉంది. భీంగల్ మున్సిపాలిటీ ఇటీవలే ఏర్పాటైన స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకింగ్‌లో మాత్రం వెనకబడింది. జాతీయ స్థాయిలో 1325, రాష్ట్రస్థాయిలో 118వ ర్యాంకు సాధించింది.

అంతంత మాత్రంగానే స్వచ్ఛత..

స్వచ్ఛత ఆధారంగా కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకులను ఇస్తుంది. గతంలో ఇచ్చిన ర్యాంకులకంటే మెరుగైన ర్యాంకులు సాధించేందుకు నగర కార్పొరేషన్‌తో పాటు మున్సిపాలిటీలు ముందునుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సి ఉంటుంది. పారిశుధ్యంపై, ఇంటింటి చెత్త సేకరణ, తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించడం, ప్లాస్టిక్ నిషేధం వంటి కార్యక్రమాలను నిర్వహించాల్సి ఉంటుంది. తడి చెత్తను కంపోస్ట్ ఎరువుగా మార్చడం, ఇంటింటి చెత్త సేకరణ, తడి చెత్తను పొడి చెత్తను వేరు చేయడం వంటి అంశాలలో ర్యాంకింగ్‌లు ఇస్తారు. నిజామాబాద్ నగర కార్పొరేషన్ ఇంటింటి చెత్త సేకరణలో 71 శాతం, చెత్త ఉత్పత్తిలో 28 శాతం, తడి చెత్తను కంపోస్ట్ ఎరువుగా మార్చే అంశంలో 97 శాతం మార్కులు సాధించింది. బోధన్ మున్సిపాలిటీ ఇంటింటి చెత్త సేకరణలో 43 శాతం, చెత్త ఉత్పత్తిలో 37 శాతం, కంపోస్ట్ ఎరువుగా మార్చే ప్రక్రియలో 99 శాతం మార్కులు సాధించింది. ఆర్మూర్ మున్సిపాలిటీ 53 శాతం ఇంటింటి చెత్త సేకరణ, 24 శాతం చెత్త ఉత్పత్తి, 98 శాతం కంపోస్ట్ ఎరువు విషయంలో మార్కులు సాధించింది. భీంగల్ మున్సిపాలిటీ మాత్రం ఇంటింటి చెత్త సేకరణలో 78 శాతం, చెత్త ఉత్పత్తిలో 39 శాతం మార్కులు సాధించింది.

వేధిస్తున్న సిబ్బంది కొరత..

నిజామాబాద్ నగర పాలక సంస్థలో పారిశుధ్య సమస్య అధికంగా ఉంటుంది. జనాభా ప్రకారం రోజురోజుకూ నిజామాబాద్ నగరం విస్తరణ పెరుగుతుండటం, జనాభా కూడా పెరుగుతుండటం వల్ల అనేక సమస్యలు వస్తున్నాయి. సరిపడా పారిశుధ్య సిబ్బంది లేకపోవడం, పర్యవేక్షణాలోపం వల్ల నగరంలో పారిశుధ్య సమస్య ఎక్కువగా ఉంటుంది. పారిశుధ్య కార్మికుల సంఖ్య తక్కువగా ఉండటంతో పాటు శానిటరి ఇన్స్‌పెక్టర్లు సైతం రెగ్యులర్ సిబ్బంది లేకపోవడంతో పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనబడుతోంది. నిజామాబాద్ నగర పాలక సంస్థలో శానిటరి ఇన్స్‌పెక్టర్లు అంతా జవాన్‌లుగా ఉండి ఇన్‌చార్జిలుగా పనిచేస్తున్నారు. రెగ్యులర్ సిబ్బంది లేకపోవడంతో ఔట్‌సోర్సింగ్ సిబ్బంది ద్వారానే శానిటరి ఇన్స్‌పెక్టర్లు పనిచేస్తున్నారు. బోధన్, ఆర్మూర్ మున్సిపాలిటీలలోనూ సరిపడా పారిశుధ్య కార్మికులు, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు లేరు. 2018లో ఏర్పడిన భీంగల్ మున్సిపాలిటీలో అనేక సమస్యలు ఉన్నాయి. మున్సిపాలిటీగా ఏర్పాటైన సరైన వసతులు లేక ర్యాంకింగ్‌లో భీంగల్ వెనకబడింది.

మెరుగైన ర్యాంకు సాధనకు కృషి చేస్తున్నాం..

: దిలీప్‌కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్



ఈయేడాది స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకింగ్‌లో నిజామాబాద్ నగర పాలక సంస్థ మెరుగైన ర్యాంకును సాధించింది. వచ్చే ఏడాది కూడా మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఇప్పటి నుంచే ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం. తడి చెత్త పొడిచెత్తను వేరువేరుగా సేకరించేందుకు నగరంలో ఆరు డివిజన్‌లను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశాం. నగరంలో జనసాంద్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి 50 మరుగుదొడ్లను నిర్మించేందుకు ప్రణాళికలు చేస్తున్నాం. నిధుల కొరత లేదు. వచ్చే ఏడాది మెరుగైన ర్యాంకు సాధిస్తాం.

బహుజన కాలనీలో ఘనంగా బోనాల జాతర



బోనాల ఊరేగింపులో పాల్గొన్న నుడా చైర్మన్ కేశవేణు



పూజలు చేస్తున్న మహిళలు

● హాజరైన నుడా చైర్మన్

నిజామాబాద్ కల్చరల్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): నగరంలోని బహుజన కాలనీలో సోమవారం బండ పోచమ్మకు ఘనంగా బోనాల జాతర నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా నుడా చైర్మన్ కేశవేణు హాజరై బోనాన్ని నెత్తిన పెట్టుకొని ఊరేగింపులో పాల్గొన్నారు. బోనాల ఊరేగింపు డప్పు వాయిద్యాలతో శివసత్తుల విన్యాసాలతో సాగింది. అమ్మవారికి బోనాలను సమర్పించుకొని ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రామర్తి గోపికృష్ణ, వేణు రాజ్, పార్థసారధి, రాజేష్, గోవర్ధన్, ట్రాన్స్ జెండర్స్ అసోసియేషన్ నాయకులు గంగా, జరీనా, రక్ష, బహుజన కాలనీ అభివృద్ధి కమిటీ నాయకులు మారుతి, అలీ, లక్ష్మి, షాదుల్లాఖాన్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణానికి భూమి పూజ

సిరికొండ, జూలై 21(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి పంచాయతీ కార్యదర్శి వినీల్‌తో కలిసి కాంగ్రెస్ నాయకులు సేవాలాల్ తండాల్లో బందెల జ్యోతి ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేశారు. త్వరగా ఇల్లు నిర్మించుకుంటే ప్రభుత్వం బిల్లులు విడుదల చేస్తుందనిబీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి శోభన్ తెలిపారు. ఇందులో మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఆసీఫ్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు మొట్టల రాము, దిగంబర్, శివ, రాజు, ధర్మ పాల్గొన్నారు.



నడిపల్లి తండాలో నిల్వ నీటిని పారబోస్తున్న వైద్య సిబ్బంది

వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

● నడిపల్లి తండాలో దోమలు, ఈగల నివారణపై అవగాహన

డిచ్‌పల్లి, జూలై 21 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి క్రిష్టిన నడిపల్లి తండలో సోమవారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటి ముందు నీటి నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా చికున్ గున్య, డెంగీ నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. అనంతరం పరిసర ప్రాంతాల్లో డెమె పాస్ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాస్ గౌడ్, అధికారులు జయశ్రీ, శంకర్, ఆరోగ్య సిబ్బంది అక్బర్, వెంకట్, మహాలక్ష్మీ, ఆశాలు సునీత, లత, విజయ పాల్గొన్నారు.

నేడు ప్రపంచ మెదడు దినోత్సవం

సుభాష్‌నగర్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): మెదడు ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం మెదడు సంబంధిత వ్యాధుల నివారణ చికిత్సలపై ప్రజలకు తెలియజేయాలని జూలై 22న ప్రపంచ మెదడు దినోత్సవాన్ని జరుపుకొంటారు. శరీరం మొత్తాన్ని నియంత్రించే ఆలోచనలు, భావాలు, కదలికలు, జ్ఞాపకశక్తి, శరీర విధులను మెదడు పర్యవేక్షిస్తుంది. మెదడును ఆరోగ్యంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరికి అవసరం. ప్రస్తుత జీవనశైలిలో ఒత్తిడి, సరైన నిద్ర లేకపోవడం, పోషకాల లోపం, శారీరక శ్రమ లేకపోవడం వంటి అనేక కారణాలపై మెదడు ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. దీని ఫలితంగా స్ట్రోక్, అల్జీమర్స్, పార్కినస్స్, డిమోన్షియా, బ్రెయిన్ ట్యూమర్ లాంటి న్యూరో లాజికల్ సమస్యలు పెరుగుతున్నాయి. చిన్న వయస్సు నుంచే మెదడు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడం చాలా ముఖ్యం అని ప్రముఖ వైద్య నిపుణులు కృష్ణ ఆదిత్య తెలిపారు. క్రమం తప్పకుండా వ్యాయామం, శారీరక శ్రమ మెదడుకు రక్త ప్రసరన పెంచి జ్ఞాపకశక్తిని, ఆలోచన సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుందన్నారు. ప్రతీరోజు 7 నుంచి 8 గంటలు నాణ్యమైన నిద్ర మెదడుకు విశ్రాంతిని ఇచ్చి మెదడు సరిగ్గా పనిచేయడానికి సహాయపడుతుందన్నారు. ఒత్తిడిని తట్టుకోవడం, ధ్యానం, యోగ్యా, శ్వాస వ్యాయామాలు వంటివి ఒత్తిడిని తగ్గించి మెదడుపై సానుకూల ప్రభావం చూపుతాయని అన్నారు. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేసుకొని సమస్య లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యుడిని సంప్రదించాలన్నారు.



హైమాస్ట్ లైట్స్‌ను ప్రారంభిస్తున్న నాయకులు

రావుట్లలో హైమాస్ట్ లైట్ల ప్రారంభం

సిరికొండ, జూలై 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రావుట్ల గ్రామంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఏర్పాటు చేయించిన హై మాస్ట్ లైట్లను మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు తోట రాజన్న సోమవారం ప్రారంభించారు. ఎమ్మెల్సీ కోట నిధుల నుంచి రెండున్నర లక్షలు వెచ్చించి ఈ ఏర్పాటు చేయించారని తోట రాజన్న తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్‌లు రఘువాస్, మహేష్ యాదవ్, వీడీసీ చైర్మన్ నత్తి భూమయ్య, నాయకులు శ్రీనివాస్, బీఆర్ఎస్ ఐటీ సెల్ కన్వీనర్ తోట రాజేందర్, నత్తి పెద్ద భూమయ్య, సాయిలు, బాల్‌రాజ్, తాహెర్ పాల్గొన్నారు.

మత్తు పదార్థాల వాడకాన్ని అరికట్టాలి

● ఎస్సైకి సిరికొండ గ్రామాభివృద్ధి కమిటీ వినతి

సిరికొండ, జూలై 21 (ఆంధ్రజ్యోతి): మత్తు పదర్థాల వాడకాన్ని అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని సిరికొండ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు ఎస్సై రామకృష్ణను కోరారు. ఈ మేరకు సోమవారం ఎస్సైని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయనను సన్మానించారు. సిరికొండ గ్రామానికి చెందిన రైతులు వ్యవసాయ పొలాల వద్దకు ఉదయం నుంచి రాత్రి వరకు తిరుగుతూనే ఉంటారని, వారికి హెల్మెట్ లేదంటూ జరిమానా విధించవద్దని వీడీసీ సభ్యులు ఎస్సైకి విజ్ఞప్తి చేశారు. గ్రామంలో మత్తు పదార్థాల వాడకాన్ని అరికట్టడంతో పాటు పేకాటను సైతం కట్టడికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రామస్వామిగౌడ్, కోశాధికారి బాలయ్య, సభ్యులు పిప్పెర సంజీవ్, రమేష్, భూమేశ్వర్, లక్ష్మన్, గంగాధర్, పురుషోత్తం, మోహన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

నవీపేట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన సీపీ

(ఐదో పేజీ తరువాయి)

సూచించారు. రౌడీషీటర్లను ప్రతి రోజూ వారి దినచర్యలను గ్రహించి తిరిగి వారు ఎలాంటి నేరాలు చేయకుండా తగు చర్యలు తీసుకోవాలని, వారి ఆగడాలను పూర్తిగా అణగదొక్కాలని ఆదేశించారు. గంజాయి నిర్మూలనకు అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఎవరైన గంజాయికి బానిస అయితే వారికి కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. గంజాయి నిర్మూలనకు ప్రతిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. సైబర్ మోసాల గాళ్ల నుండి ప్రజలు మోసపోకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. గేమింగ్ యాప్‌ల పట్ల ప్రజలు మోసపోకుండా ఎప్పటికప్పుడు వారికి అవగాహన కార్యక్రమాలు కల్పించాలని పేర్కొన్నారు. సిబ్బంది సాధకబాధలు ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ వినయ్‌లు పాల్గొన్నారు.

రాణాలో ఇదేం పని..?

- నిబంధనలకు విరుద్ధంగా పోలీసు స్టేషన్‌లో ప్రెస్‌మీట్
- సోషల్ మీడియాలో వీడియో వైరల్
- మండిపడుతున్న నెటిజన్లు

నిజామాబాద్, జూలై 21: పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ నాయకులు ప్రెస్‌మీట్ నిర్వహించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో చక్కెర్లు కొడుతోంది. ఇటీవల జిల్లా కాంగ్రెస్ పార్టీ వేల్పూరులో కనువిప్పు కార్యక్రమానికి పిలుపునిచ్చిన సందర్భంగా పోలీసులు పలువురు కాంగ్రెస్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్లకు తరలించారు. ఈ క్రమంలో బాల్కొండ నియోజకవర్గానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసి ఆర్మూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ క్రమంలో పోలీసులు బయటకు వెళ్లగానే కాంగ్రెస్ నాయకులు ప్రెస్‌మీట్ నిర్వహించి, వీడియోలనున విడుదల చేశారు. అయితే వారు సమావేశం నిర్వహించిన టేబుల్‌పై పోలీస్ టోపీలు ఉండటాన్ని వారు గుర్తించలేదు. ఈ వీడియో వైరల్ కావడంతో పోలీసులకు తలనొప్పి వ్యవహారంగా మారింది.

చికెన్ ధరలు

రకం	: లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	: రూ.220	రూ.270	రూ. 290
వెన్‌కాబ్(కిలో)	: రూ.230	రూ.280	రూ. 300

బంగారం ధరలు

బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.99,200	రూ.91,700	రూ.1170

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్

స్క్రీన్-1 : సూపర్ మ్యాన్ (11.00, 7.55)
: ఎఫ్-1 ది మూవీ (1.50)
: జురాసిక్ వరల్డ్ (ఇంగ్లీష్) (5.05)
: జూనియర్ (10.45)
స్క్రీన్-2 : సైయ్యారా (హిందీ) (10.10, 1.20, 4.30, 7.40, 10.50)
స్క్రీన్-3 : జూనియర్ (11.00, 2.10, 7.30)
: స్మర్ఫ్స్ (ఇంగ్లీష్) (5.20)
: క్నోవాట్ యు డిడ్ లాస్ట్ సమ్మర్ (ఇంగ్లీష్ (10.40)
స్క్రీన్-4 : స్మర్ఫ్స్ (ఇంగ్లీష్) (11.35)
: మై బేబి (1.45, 7.20)
: కొత్తపల్లిలో ఒకప్పుడు (4.40, 10.15)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : జూనియర్ (1.30, 4.30, 7.20, 10.00)
స్క్రీన్-2 : జూనియర్ (11.00)
: కొత్తపల్లిలో ఒకప్పుడు (1.50, 4.40, 10.30)
: మై బేబి (7.30)
స్క్రీన్-3 : కొత్తపల్లిలో ఒకప్పుడు (11.00, 7.30)
: మై బేబి (1.30)
: సూపర్ మ్యాన్ (4.30, 10.20)

దేవి: జూనియర్ (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్ : ఏం మాయ చేసావే (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్ : మై బేబి (11.15, 2.15, 6.15, 9.15)
లలితామహాల్: కొత్తపల్లిలో ఒకప్పుడు (11.15, 2.15, 6.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్